

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,6 జులై 2025

8 పేజీలు




# ఇసుక కాలుష్యం



## కాకినాడ స్టాక్ యార్డ్ తరలించాలి

- ఓ ప్రైవేట్ ఏజెన్సీకి ఎర్ర తివాచీనా...! - నగరం నడిబొడ్డులో నరకం
- ఇసుక గాలులతో వాహనచోదకులకు తీవ్ర ఇబ్బందులు
- వందలాది టిప్పర్ల రాకపోకలకు నిలిచిన వాహనాలతో ట్రాఫిక్ సమస్యలు
- చుట్టూ నివాస సముదాయాల మధ్యలో "స్టాక్ యార్డ్"తో నిత్యం ప్రజలకు అవస్థలు
- ఈ అక్రమాల వెనుక ఉన్నది ఎవరూ...? ప్రజల్లో ప్రశ్న
- స్మార్ట్ సిటీ నడిబొడ్డులో ప్రైవేటు ఏజెన్సీకి ప్రభుత్వ స్థలం అప్పగించింది ఎవరు?
- వెంటనే ఇక్కడినుంచి స్టాక్ యార్డ్‌ను తరలించి, ప్రజలను రక్షించాలని కలెక్టర్ షాన్మోహన్‌కి వినతి



ఒక అందమైన సముద్రతీరం కాకినాడ స్మార్ట్ సిటీ నడిబొడ్డులో ఇసుక స్టాక్ యార్డ్‌ను ప్రైవేటు ఏజెన్సీకి చెందిన కాంట్రాక్టర్ రాత్రి పగలు తేడా లేకుండా వందలాది టిప్పర్ల నడిపిస్తూ ఇసుక నిర్వహిస్తుండడంతో చుట్టూ నివాస సముదాయాల ప్రజలు, వాహనదారులు గాలి, భూమి, నీటి కాలుష్యంతో, ట్రాఫిక్ సమస్యలతో నరకయాతన పడుతున్నారు. కాకినాడ కొండయ్యపాలెం బ్రిడ్జి నుంచి ఎల్.బి.నగర్‌కి మధ్యలో కొత్తగా రూ.కోట్లతో 100 అడుగుల రహదారి నిర్మించారు. ఈ రహదారి ఆనుకొని మహాత్మా వీధి పక్కన ఓ ఇసుక కాంట్రాక్టర్ ఇసుక స్టాక్‌యార్డ్ నిర్వహిస్తున్నాడు. ఈ స్టాక్‌యార్డ్‌తో తీవ్ర కాలుష్యం ఏర్పడుతుందని చుట్టూ నివాసాలవారు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ప్రశాంతంగా జీవనం సాగిస్తున్న మాకు ఇంత దారుణ నరకం ఏమిటి అని ఆవేదనతో ప్రశ్నిస్తున్నారు. వందలాది టిప్పర్లు రాత్రి పగలు తేడా లేకుండా అతివేగంగా తిరుగుతూంటే భయం గుప్పెట్లో చిన్నపిల్లలతో బిక్కుబిక్కుమని బ్రతుకుతున్నట్లు అక్కడి వాసులు ఆపోతున్నారు.బలమైన గాలులు వీస్తున్నప్పుడు ఇసుక ధూళిని గాలితో ఎత్తి కణాలను విస్తారంగా రవాణా చేసినప్పుడు వాయుకాలుష్యం ఏర్పడుతుంది. ఇసుక ముక్కులోకి , నోటిలోకి వెళ్లి ప్రమాద భరితంగా మారుతుంది ప్రజలకు. రూ.కోట్ల ఖర్చుతో వేసిన కొత్త రహదారి అప్పుడే పాడ్కెపోయే పరిస్థితికి వచ్చింది. స్కూల్‌కి వెళ్ళే పిల్లలు బయటకు రావడానికే భయపడుతున్నారు. వాహన చోదకులు అటు వెళితే కళ్ళల్లో ఇసుక పడుతుందని అటువైపు వెళ్లడం ఆపేశారు. ఆ రోడ్డులో ప్రొక్లైన్ అడ్డుగా పెట్టి టిప్పర్లతో ఇసుక వేయడంతో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం. స్మార్ట్ సిటీలో నగరం నడిబొడ్డున నిబంధనలకు వ్యతిరేకంగా ఓ ప్రైవేటు ఇసుక కాంట్రాక్టర్ ఏర్పాటు చేసిన స్టాక్‌యార్డ్‌తో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. నరకయాతనే... వెంటనే ఈ స్టాక్‌యార్డ్‌ని ఇక్కడినుంచి తరలించాలని పిల్లలు, పెద్దలు, మహిళలు, వృద్దులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దయగల డ్కెనమిక్ కలెక్టర్ షాన్మోహన్ పరిశీలన చేసి సత్వరమే న్యాయం చేస్తారనే ఆశతో అక్కడి ప్రజలు జీవిస్తున్నారు. ప్రభుత్వం నుంచి భారీగా లక్షల్లో ఆదాయం పొందుతూ.. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఓ ఇసుక ప్రైవేటుకాంట్రాక్టర్ అరాచక బరితెగింపు... చుట్టూ నివాస సముదాయాల ప్రజల తీవ్ర ఇబ్బందులు..ఇసుక కాలుష్యంపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : 2లో..

# అన్ని విద్యాసంస్థలు మెగా పేరెంట్-టీచర్ సమావేశం నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్




**అమలాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్ సమావేశం 2.0 నిర్వహించాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలలో, ప్రైవేట్ అనైడెడ్ కళాశాలలు, పాఠశాలలు, ప్రభుత్వ అనుబంధ విద్యాసంస్థలు అన్నింటిలోఈమెగా పేరెంట్-టీచర్ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.కోనసీమ జిల్లాలో

- తరువాయి 2లో..


## పెద్ద కర్మ



జననం : 14-04-1936

మరణం: 24-06-2025

నా భార్య కీ॥శే॥ శ్రీమతి పెనుమాల సావిత్రి గారు
ది. 24-06-2025, మంగళవారం రోజున సర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.
పెద్దకర్మ ది. 06-07-2025 ఆదివారం రోజున #3-204, మధురానగర్, కాకినాడ లోని మా స్వగృహము నందు జరుపబడును. కావున బంధువులు మరియు స్నేహితులు విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మనవి.

కుమార్తెలు:
డా॥ జె.వి. జ్యోతి, ఫోన్: 9849154594
డా॥ ఎన్.వి. మిత్ర, ఫోన్: 8978247708
డా॥ పి.వి. శాంతి, ఫోన్: 9989278825
డా॥ వై.వి. వాణి, ఫోన్: 447738639192

ఇట్లు
పెనుమాల విశ్వనాధం
ఫోన్: 8985781389
కుమారుడు: డా॥ పి.వి. బుద్ధ
ఫోన్: 7658978698

## ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 2.0 నిర్వహించాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్ యాజమాన్యాలలోని పాఠశాలు, జూనియర్ కళాశాల లన్నిటిలో ఈ నెల 10వ తేదీన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాలను ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన జారీ చేస్తూ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పరస్పర సమన్వయంతో విద్య, ప్రవర్తన, సామాజిక అవగాహన పరంగా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది ఉత్తమ మానవ వనరులను దేశానికి అందించే లక్ష్యంగా మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 1260 ప్రభుత్వ, 596 ప్రయివేట్, 20 ఎయిడెడ్ పాఠశాలలు వెరసి మొత్తం 1876 పాఠశాలలన్నిటిలో చదువుతున్న 2,78,932 మంది విద్యార్థులు, అలాగే 141 ప్రభుత్వ, ప్రయివేట్ జూనియర్ కళాశాల్లోని 45,344 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో ఈ మెగా పిటియం-2.0 కార్యక్రమాలను ప్రభుత్వ నిర్దేశాల కనుగుణంగా ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్నామని ఆయన తెలియజేసారు. కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, ప్రణాళికలను అన్ని పాఠశాలు, కళాశాలల్లో నాలుగు రోజులు ముందుగానే సమాయత్తం చేయాలని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు, పేరెంట్-టీచర్ అసోసియేషన్లకు ఆయన సూచించారు. కార్యక్రమాల నిర్వహణకు అంశాలవారీగా ఆహ్వానం, బడ్జెట్, కోనుగోళు, పాఠశాల పరిశుభ్రత, సుందరీకరణ, పర్యావణ భద్రత, రెసెప్షన్, సిట్టింగ్ ఏర్పాట్లు, ప్రగతి నివేదిక తయారీ, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు, ఆహారం, త్రాగునీరు, క్రమశిక్షణ, పార్కింగ్, వైద్య సహాయం, గ్రీన్ పాస్ పోర్టు, డాక్యుమెంటేషన్, ఫొటో, వీడియో కవరేజి, తల్లికి వందనం, మీడియా కవరేజిల కొరకు కమిటీలను ఏర్పాటు చేసి ఆయా విధులను అప్పగించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు అందరు ఈ కార్యక్రమంలో తప్పక పాల్గొనేలా ఆహ్వానించి, హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందించాలని, విద్యార్థి బహుముఖ వికాశం కొరకు వారి సహకారంపై ముఖాముఖి చర్చించాలన్నారు. అలాగే విద్యార్థుల హెల్త్ కార్డులను తల్లిదండ్రులకు చూపి, వారి పోషణ, ఆరోగ్య రక్షణ గురించి వారితో చర్చించాలన్నారు. మాదక ద్రవ్యాల వల్ల దుష్ప్రభావలు వివరి ంచి, వాటి నుండి విద్యార్థులను దూరంగా ఉంచడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయల పాత్రలను తెలియజేయాలన్నారు. విద్య ప్రోత్సాహనికి, పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. గ్రీన్ పాస్‌పోర్టు-అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం క్రింద ఆశక్తి కలిగిన విద్యార్థి ఇంటి దగ్గర గాని, పాఠశాలలో గాని, పబ్లిక్ స్థలంలో ఒక మొక్క నాటేందుకు అవసరమైన మొక్కలను మండల స్టాక్ పాయింట్ల నుండి ముందే సేకరించి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అమ్మపేరుతో మొక్క నాటి పోర్టల్ లో ఫోటోలు అప్ లోడ్ చేసిన విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్ట్ జారీచేయాలని తెలిపారు. తల్లికి వందనం అంశం ద్వారా అమ్మ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించి, వారి తల్లులకు పువ్వులతో పాదాభివందన కార్యక్రమం నిర్వహించాలన్నారు. మెగా పిటియం 2.0 కార్యక్రమాలకు హాజరైయ్యే తల్లుల కొరకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ వంటి క్రీడలు, తండ్రులకు టగ్-ఆఫ్-వార్ పోటీలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలు, కళాశాలల్లో నిర్వహించిన మెగా పిటియం కార్యక్రమాలను ఫొటో, వీడియో డాక్యుమెంటేషన్ చేయాలని, కార్యక్రమం జరిగేపుడు హాజరైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి, పిటిఏ సభ్యులు, అతిధుల చిత్రికరణ 30 నుండి 40 సెకండ్ల లైవ్ వీడియోలను లీప్ యాప్ పిటియం మాడ్యూల్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. మెగా పిటియం 2.0 కార్యక్రమాల నిర్వహణకు నిర్దేశించిన సవివరమైన మార్గదర్శకాలను లీప్ యాప్‌లోని పిటిఎం మాడ్యూల్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు, పాఠశాల యాజమాన్య కమిటీలు, పేరెంట్- టీచర్ అసోసియేషన్లు అందరూ సమిష్టిగా మెగా పిటియం-2.0కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తమ ప్రకటనలో కోరారు.

# ఇసుక కాలుష్యం

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

కాకినాడ నగరం 'పెన్షనర్స్ పారడైజ్'గా పేరొందింది. ప్రశాంత తీరప్రాంత కాకినాడ అన్ని రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతోంది. కార్పొరేషన్ మౌలిక వసతులు సమర్థవంతంగా కల్పిస్తుండడంతో ప్రజలు ఆనందంగా జీవిస్తున్నారు. కాకినాడ కొండయ్యపాలెం బ్రిడ్జి నుంచి ఎల్.బి.నగర్ మధ్యలో కొత్తగా రూ.కోట్లతో పెద్ద రహదారి రెండు లైన్లుగా నిర్మించారు. ట్రాఫిక్ నిత్యం రద్దీగాఆరహదారిపై ఉంటూ, చుట్టూ నివాస సముదాయాలు బాగా పెరిగాయి. ఇటువంటి తరుణంలో కాకినాడ స్టాక్‌యార్డ్ పేరుతో ఉచిత ఇసుక రవాణా చేసి, నిల్వ చేసి అమ్మడానికి 3 నుండి 4 యకరాలు ఖాళీ స్థలం సొంతంగా గానీ,లీజులో గానీ ఉన్న ఏజెన్సీలు కావాలని జిల్లా మైనింగ్ అధికారులు గతసంవత్సరం చివరలో నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించారు. ఆ ఏజెన్సీని సొంతం చేసుకున్న ఓ కాంట్రాక్టర్ అతని సొంత భూమిలో స్టాక్ యార్డ్ నిర్వహణ వ్యాపారం చెయ్యాలి గాని ప్రభుత్వ భూమిలో ఈ వ్యాపారం చేస్తూ రూ.కోట్లు సంపాదించడం ఏమిటి? ఇక్కడ నగరం నడిబొడ్డులో మేము ఇబ్బందులు పడటం ఏమిటో అస్సలు అర్థం కావటం లేదని ప్రజలు దీనంగా వాపోతున్నారు. దీనికి వెనుక ఉన్న నాయకులు ఎవరు...ఎందుకు ఇలా ప్రజలు ఇబ్బంది పడే నిర్ణయాలు చేశారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**తీవ్ర కాలుష్యం...**కాకినాడ ఇసుక స్టాక్‌యార్డ్‌తో తీవ్ర గాలి, భూమి కాలుష్యం ఏర్పడుతుందని చెబుతున్నారు. ఎక్కడినుంచో వందల టిప్పర్లలో నిత్యం ఇసుక తీసుకురావడం, ఇక్కడ లక్షల టన్నుల్లో స్టాక్ పెట్టడం... మళ్ళీ ఇక్కడనుంచి తరలించడం ఇటువంటి వ్యవహారం ఎక్కడో ఊరు చివర పెట్టుకోవాలి కానీ...నివాస సముదాయాల మధ్య, ప్రభుత్వ భూమిలో ప్రైవేటు కాంట్రాక్టర్ వ్యాపారం చేయడం, దానికి మైనింగ్ అధికారులు వత్తాసు పలకడం అత్యంతదారుణంగాబరితెగింపేనని చర్చించుకుంటున్నారు. వర్షాకాలంలో తీవ్రంగావీచేగాలులతో,ఇసుకరేణువులు ఎగిరిపడుతూండడంతో చుట్టుపక్కల ఉన్న నివాసాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కళ్ళలోకి, ముక్కులోకి ఇసుక వెళ్ళడం వలన ఆరోగ్య సమస్యలు ఏర్పడినట్లు ఆవేదనతో చెబుతున్నారు.

**ఓ ప్రైవేటు ఏజెన్సీకి ఎర్ర తివాచీనా...!**

మైనింగ్ శాఖ అధికారులు ఉచిత ఇసుక పంపిణీకి స్టాక్‌యార్డ్స్ నిర్వహణకు ప్రైవేటు ఏజెన్సీల కోసం నోటిఫికేషన్ ద్వారా ఏజెన్సీల ఎంపిక కోసం దరఖాస్తులు ఆహ్వానించారు. దానిలో భాగంగా కాకినాడ స్టాక్‌యార్డ్ నిర్వహణ కోసం దరఖాస్తుదారుఅయిన ఏజెన్సీకి మూడు ఎకరాల సొంత స్థలం లేదా లీజు స్థలం ఉండాలన్నది నిబంధన... మరీ స్మార్ట్ సిటీ నగరం నడిబొడ్డులో ప్రజలకు నరకయాతన పెట్టించేలా... ఇక్కడ భూములను ఎందుకు కేటాయించారు. కాకినాడ జిల్లాలో ఇతర ప్రాంతాల్లో ఇంకా చాలా ఏజెన్సీలు మైనింగ్ శాఖకు దరఖాస్తు చేశాయి... వారు ప్రైవేటు భూమిలో ఊరికి దూరంగా స్టాక్‌యార్డ్‌లు ఏర్పాటు చేసుకున్నారు.మరి ఈ ఏజెన్సీకే ఎందుకు ఇలా ప్రభుత్వ భూమిని వాడుకునేలా స్మార్ట్ సిటీ నగరం నడిబొడ్డున అవకాశం ఎవరు ఇచ్చారు...దీని వెనుక ఉన్న ఆ షాడో నేతలపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు...

**వెంటనే తరలించాలి...**కాకినాడ స్టాక్‌యార్డ్‌లోని ఇసుక ఇక్కడ నుంచి వెంటనే తరలించాలని అక్కడి ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.ఆఏజెన్సీ నిర్వాహకుల ఇసుక కాలుష్యంతో విసిగి వేసారిన ప్రజలుఆవేదన చెందుతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం వందలాది టిప్పర్లు రోడ్లపై వేగంగా తిరుగుతూ భయభ్రాంతులకు గురి చేస్తుండడం, వాటి నుంచి గాలి, శబ్ద కాలుష్యం ఏర్పడటంతో ఆందోళన చెందుతున్నారు. దయగల జిల్లా కలెక్టర్ షాన్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా లు పరిశీలన చేసి వెంటనే స్టాక్‌యార్డ్ తొలగించి న్యాయం చేయాలని ప్రజలు వేడుకొంటున్నారు.

## సమాజ సేవకు చక్కని వేదిక రోటరీ - డాక్టర్ గోపి



కాకినాడ, మేజర్ న్యూస్ : రోటరీ క్లబ్‌లో శనివారం సాయంత్రం జరిగిన రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రతిష్టాపన ఉత్సవం ఘనంగా జరిగింది. అధ్యక్షులుగా వంశీ చెస్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ గోపీనాథ్, కార్యదర్శిగా ట్రస్ట్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ సానా ప్రవీణ్, కోశాధికారిగా శ్రీ ఆదిత్య హాస్పిటల్ అధినేత వి.ఉదయ చక్రవర్తి లచే పాస్ట్ డిసిడ్ గవర్నర్ డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు ఇన్స్టిలేషన్ ఆఫీసర్‌గా వ్యవహరించి బాధ్యతలు స్వీకరింపజేశారు.

రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ గోపీనాథ్ ప్రసంగిస్తూ క్లబ్బు చేపట్టిన శాశ్వత ప్రాజెక్టులు మరింత సమర్థవంతంగా పనిచేసే విధంగా ఆయా కమిటీల చైర్మన్‌తో సమన్వయం చేసుకుంటూ పనిచేయడం జరుగుతుందన్నారు. సమాజానికి అవసరమైన సేవా కార్యక్రమాల నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి కార్యక్రమంలోనూ సభ్యులను భాగస్వామ్యం చేస్తూ సంఘటితంగా రోటరీ ఆశయాలకు అంకితమవుతామని డాక్టర్ గోపీనాథ్ ప్రకటించారు. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి కాకినాడకు చెందినవారు కావడం ఎంతో శుభపరిణామమని, వారి సహాయ సహకారాలతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడానికి కృషి చేస్తామన్నారు. తమ క్లబ్ ఆధ్వర్యంలో శాశ్వత ప్రాజెక్టులు నిర్వహించడం జరుగుతుందని దానితోపాటు క్లబ్‌లో ఉన్న వైద్య మిత్రుల సహకారంతో మారుమూల ప్రాంతాలలో వైద్య శిబిరాల నిర్వహణకు కృషి చేస్తామని చెప్పారు.రోటరీ అంతర్జాతీయ అధ్యక్షుల సందేశమైన యూనిటీ ఫర్‌గుడ్ ఆచరణలోకి తీసుకురావడానికి ప్రత్యేకత శ్రద్ధ తీసుకుంటామని డాక్టర్ గోపీనాథ్ చెప్పారు.క్లబ్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీగా సుధా యూరాలజీ హాస్పిటల్ అధినేత పిడిజి డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు, అసిస్టెంట్ గవర్నర్‌గా ఛార్మ్స్ బ్యూటీ క్లినిక్ అధినేత అప్పసాని కృష్ణకుమారి, ఉపాధ్యక్షులుగా ఎం.పవన్, క్లబ్బు ట్రెనర్‌గా వి.ఆనంద్, ఫౌండేషన్ చైర్మన్‌గా డాక్టర్ ఎస్.రామకృష్ణ, మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్‌గా చోడిశెట్టి పెద్దరాజు, పబ్లిక్ ఇమేజ్ కమిటీ చైర్మన్‌గా ఆర్.గోవిందరాజులు, సర్వీస్ ప్రాజెక్ట్ చైర్మన్‌గా నల్లమిల్లి మాచారెడ్డి, డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్‌గా నరహరిశెట్టి రవికృష్ణ, హ్యాపీ స్కూల్స్ రోటరాక్ట్ అండ్ ఇంటర్ కమిటీ చైర్మన్‌గా ఎస్.చిరంజీవి రెడ్డి, పల్స్ పోలియో ప్రోగ్రాం కమిటీ చైర్మన్‌గా ఎన్.ఉదయభాను, క్లబ్ ఇంటర్నేషనల్ సర్వీస్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ మొండి రవికుమార్ (చేయూత) ప్రభుతులు బాధ్యతలు స్వీకరించారు.క్లబ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లుగా జె.చంద్రరావు, బదిరెడ్డి వెంకన్న, లంక సాయిబాబు, టి.సూర్యనారాయణ, జీవీ కృష్ణ ప్రకాష్, ఐపిపి ఎస్.శ్రీకాంత్, 2026-27 అధ్యక్షులుగా ఎన్నికైన తాళ్లూరి శ్రీనివాసరాజు, జీకే శ్రీనివాస్, చెలికాని సూర్యారావు ప్రభుతులు కూడా బాధ్యతలు స్వీకరించారు.రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ శాశ్వత ప్రాజెక్టుల కమిటీలు అయిన రోటరీ బ్లడ్ బ్యాంక్‌కు చైర్మన్‌గా డాక్టర్ ముత్తా నవీన్, హ్యాపీ స్కూల్స్ ప్రాజెక్ట్ చైర్మన్‌గా ఎస్.చిరంజీవి రెడ్డి ప్రభుతులు కూడా బాధ్యతలు స్వీకరించారు.

## అన్ని విద్యాసంస్థలు మెగా పేరెంట్-టీచర్ సమావేశం నిర్వహించాలి

మొదటిపేజి తరువాయి

2,150 పాఠశాలలు మరియు ఇతర విద్యా సంస్థలలో జులై 10వ తేదీ గురువారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 4గంటలపాటు సమావేశం నిర్వహించాలని ఆదేశిం చారు. తల్లిదండ్రులు, విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలు మెరుగుపరచడం మరియు టీచర్లు తల్లిదండ్రులు భాగస్వామ్యంతో విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడమే సమావేశం ప్రధాన ఉద్దేశమన్నారు. విద్యార్థుల ప్రగతి మీద 90నిమిషాల పాటు ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు సంబంధిత క్లాస్ టీచర్లతో చర్చించాలన్నారు

. అలాగే సమావేశంలో అందరు ప్రజాప్రతినిధులను,దాతలను ,విద్యార్థులను, తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రతి ఒక్క పాఠశాలకు విద్యాశాఖ నుండి కాకుండా వేరే శాఖల నుండి ఒకరిని పరిశీలకులుగా నియమించాలన్నారు. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులందరినీ హెచ్ఎం వారి యొక్క లీఫ్ యాప్‌లో నమోదు చేయాలని, విద్యార్థులు తమ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటే కార్యక్రమం గ్రీన్ పాస్‌పోర్ట్ పేరుతో చేపట్టాలన్నారు. దీనిలో భాగంగా ప్రతి విద్యార్థి లీప్ యాప్ నందు మూడు మొక్కలు ఇండెంట్ కోరాలని సూచించారు.

ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా1,30,000మొక్కలు సిద్ధం చేయడం జరిగిందని, వీటి రవాణా ఖర్చులకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, మాదకద్రవ్యాల నివారణ, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై మహిళా పోలీసులతో ఓరియంటేషన్ కార్యక్రమం ఇవ్వడం జరుగుతుందన్నారు. చురుకుగాఉండే ఇద్దరు తల్లులను రంగోలి వంటి రిక్రియేషన్ క్రీడలు నిర్వహించాలని సూచించారు.

షైనింగ్ స్టార్స్ సన్మానించే కార్యక్రమం నిర్వహించా లన్నారు. తల్లి పేరున విద్యార్థులు తప్పనిసరిగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్యాహ్న సహపంక్తి భోజనం ఏర్పాటు చేయాలని సూచించారు. మొత్తం కార్యక్రమం ప్రక్రియలో మూడు ఫోటోలు 60 సెకండ్ల నిడివి గల డాక్యుమెంటేషన్ చేసి లీప్ యాప్ నందు అప్లోడ్ చేయాలన్నారు.

# ప్రజలకు మేలు చేసే పాలన మాది



– జగంపేటలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కూటమి పాలనలో అమలవుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి కనబడుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. శనివారం జగ్గంపేట మర్రిముక్క వీధిలో జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఏడాది సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేస్తూ రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజలతో మాట్లాడారు. అందుతున్న సంక్షేమం, జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ వైసీపీలా తమది పరదాల పాలన కాదని, ప్రజాపాలన అని తెలిపారు. జగన్ ప్రజల్లోకి రావడానికే భయపడేవారని, పరదాలు కట్టుకుతిరిగేవారని, నేటి ప్రజాపాలనలో మన ముఖ్యమంత్రి నిత్యం ప్రజల్లోనే ఉంటున్నారన్నారు. నాడు అరాచకం రాజ్యమేలితే నేడు అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో జరుగుతుందన్నారు. జగ్గంపేటకు కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాబోయే నాలుగు సంవత్సరాల్లో జగ్గంపేట పట్టణానికి శుద్ధి చేసిన మంచినీరు, రైతులకు సాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, వాకింగ్ ట్రాకు, పట్టణ యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు కూడా స్థాపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, కొండ్రోతు శ్రీను, కింగరరమణ, సుంకర బ్రదర్స్,సందక బ్రదర్స్, మారిశెట్టి గంగ, మర్రి మొక్క వీధి, సంఘం వీధి, పల్లపు వీధి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారానికి పోరాటమే శరణ్యం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే శరణ్యమని సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ అన్నారు. శనివారం రాజవొమ్మంగి ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం పార్టీ మండల కమిటీ సభ్యులు పాండవుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మాట్లాడుతూ.ఏజెన్సీలో ప్రతి గ్రామంలో స్థానికంగా అనేక సమస్యలు ఉన్నాయని వాటిని సిపిఎం నాయకులు గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని,ప్రజా సమస్యల పరిష్కారం మీద దృష్టి సారించాలని కోరారు. నిత్యవసర ధరలు,పెట్రోల్ డీజిల్ వంటి ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ప్రజల వద్ద కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇటీవీల విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం వేసిందన్నారు.స్మార్ట్ మీటర్ల బిగింపు కార్యక్రమం తలపెట్టిందని,ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. గిరిజనులకు విద్యుత్ సబ్సిడీలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో రైతులకు సబ్సిడీపై పూర్తిస్థాయిలో ఖరీఫ్ సీజన్ దాటకముందే వరి విత్తనాలు పంపిణీ చేయాలని అన్నారు. ఎరువులు, పురుగుమందులు వంటివి ప్రభుత్వమే



సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ నెల 9న కార్మికుల డిమాండ్ల పరిష్కారానికై కార్మిక సంఘాలు అన్ని ఏకతాటిపై చేపడుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు,మట్ల వాణిశ్రీ,జిల్లా కమిటీ సభ్యులు కొండ్ల సూరిబాబు,మండల కమిటీ సభ్యులు కుంజం జగన్నాథం,మంగ, పాపారావు,శ్రీను రామరాజు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు పరిష్కార వేదిక "లోక్ అదాలత్"

– 12వ అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీహరి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** రాజీమార్గమే రాజమార్గమని, ఇరు వర్గాల వారికి అవగాహన కల్పిస్తూ... లోకదాలత్ ద్వారా పెండింగ్ కేసులు పరిష్కరించుకోవచ్చని పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి ఎం శ్రీహరి అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా భాగంగా జిల్లా కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కోర్టుకు వచ్చే కక్షిదారులకు అవగాహన కల్పించారు. పెండింగ్ కేసులు పరిష్కరించేందుకు ఇరువర్గాలు రాజీ కుదుర్చుకుని రాజీమార్గం ద్వారా లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చన్నారు. పిఠాపురం మూడు బెంచ్ నందు 340 కేసులు రాగా.. 175 కేసులు పరిష్కరించారు. 12వ అదనపు జిల్లా జడ్జి ఎం శ్రీహరి ఆధ్వర్యంలో ఒక బెంచి నిర్వహించగా... సీనియర్ సివిల్ జడ్జి యం బాబు, అదనపు సీనియర్ సివిల్ జడ్జి యం. విజయరామేశ్వరి బెంచ్ లలో ఎంబిఓపి 22 కేసులు, సివిల్ 37, క్రిమినల్ 115, బ్యాంకు 1 కేసు పరిష్కారం అయ్యి రూ. 1 కోటి నలభై లక్షల రూపాయలు ఆర్థిక లావాదేవీలు పరిష్కారమయినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగా రాజారావు, సీనియర్ న్యాయవాది ఏకేవై రెడ్డి, బివిఎస్ఎన్ రాజు, ఎస్కే అబ్రాష, అల్లాడి గీత తదితరులు న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

# రేషన్ డిపోలను పరిశీలించిన తహశీల్దార్



**పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని పలు రేషన్ డిపోలను తహశీల్దార్ సిహెచ్. వెంకట లక్ష్మీ శనివారం పరిశీలించారు. దీనిలో భాగంగా ఆమె తెలుపుతూ రేషన్‌డిపోలు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు తెరిచి లబ్దిదారులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అలాగే రేషన్ సరుకుల పంపిణీతో పాటు స్టాక్ నిల్వలను పరిశీలించి, డీలర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంఎస్ఓ భారతి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్‌కు తులాభారం నిర్వహించిన వట్రపూడి గ్రామస్తులు

– బెల్లపు కుందులతో అమ్మవారికి మొక్కు చెల్లింపు



**కె.గంగవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పట్ల రామచంద్రపురం నియోజవర్గ ప్రజలు తమ అభిమానాన్ని చాటుకుంటూ తమ ప్రేమను పలు విధాలుగా వెల్లడి చేస్తున్నారు.గత సార్వత్రిక ఎన్నికల్లో రామచంద్రపురం నియోజకవర్గం నుంచి మంత్రి సుభాష్ అత్యధిక మెజారిటీతో గెలవాలని కోరుకుంటూ కె గంగవరం మండలం వట్రపూడి గ్రామ ప్రజలు అమ్మవారికి మొక్కుకున్నారు. ఎన్నికల్లో మంత్రి సుభాష్ అనూహ్య రీతిలో అత్యధిక మెజార్టీతో గెలవడంతోపాటు రాష్ట్ర క్యాబినెట్లో కార్మిక శాఖ మంత్రిగా కొలువు తీరిన సంగతి తెలిసిందే. నాటి నుంచి నియోజకవర్గ ప్రజల ఆలనా పాలన.. కష్టసుఖాల్లో తోడుగా ప్రజల్లో ఒకరిగా మమేకమై పనిచేస్తున్నారు మంత్రి సుభాష్. ఈ నేపథ్యంలో శనివారం వట్రపూడి గ్రామంలోని వెలగాలమ్మ తల్లి సమక్షంలో తమ మొక్కును చెల్లించుకున్నారు.

అమ్మవారి సమక్షంలో బెల్లపు కుందులుతో మంత్రి సుభాష్ కు తులాభారం చేసి ఆ వెలగాలమ్మ తల్లి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసే మా నాయకుడు చల్లగా ఉండాలంటూ మనసారా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దూడల నరేష్, దూడల సతీష్, బిరద నూకరాజు, దూడల లక్ష్మీనారాయణ, బొండా గంగాధర్ రావు, బిరదా మరిదేశ్వరరావు, దాసరి సత్తిరాజు (పెదకాపు) దూడల వీర్రాజు, గ్రామ ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## డాక్యుమెంట్స్ పడిపోయినవి

ఎల్లజనులకు తెలియజేయునది ఏమనగా పెద్దాపురం మండలం చంద్రమాంపల్లి గ్రామానికి చెందిన కేళంగి త్రిమూర్తులు అను నేను చంద్రమాంపల్లి గ్రామం నుండి పెద్దాపురం వచ్చుచుండగా, నాకు చెందిన 0.64 సెంట్లు (ఖాతా నెం.55, సర్వే నెం.222/4, డాక్యుమెంట్ నెం.841/1981) కి సంబందించిన భూమి డాక్యుమెంట్లు మార్గమధ్యలో పడిపోయినవి. కావున దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయవలసినదిగా కోరుచున్నాను.

కేళంగి త్రిమూర్తులు,
తండ్రి : నారాయణమూర్తి,
చంద్రమాంపల్లి, పెద్దాపురం మండలం.
సెల్ : 95536 24444

# యువత సీతారామరాజు స్ఫూర్తితో ముందుకు సాగాలి : సిఐ సన్యాసి నాయుడు

**ఏజెన్సీలో గిరిజనులకు అండగా నిలిచి బ్రిటిష్ వారిని మట్టి కరిపించిన మన్యంవిప్లవ వీరుడు సీతారామరాజు – టిడిపి సీనియర్ నాయకులు శివరామచంద్ర రాజు**







**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు శుక్రవారం పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయం, ప్రైవేట్ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్, పోలీస్ స్టేషన్, పాత పోలీస్ స్టేషన్ వద్ద సిఐ సన్యాసి నాయుడు, ఎస్సై నరసింహమూర్తి, టిడిపి సీనియర్ నాయకులు దంతలూరి శివరామచంద్రరాజు, పూర్వ విద్యార్థులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పూల మాలలు వేసి ఘనని వాళ్ళు అర్పించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద ఈ సందర్భంగా కేకు కట్ చేసి పుష్పాలతో నివాళులర్పించారు. సిఐసన్యాసి నాయుడు మాట్లాడుతూ , మన్యం వీరుడు, గిరిజనుల ఆరాధ్య దైవం అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఆయన్ని స్మరించుకుంటూఈ ప్రాంతంలో జరుపుకోవడం చాలా ఆనంద దాయకమని బ్రిటిష్ వారి అనిచివేతకు , దుర్మార్గ చర్యలకు బలై పోతున్న అమాయక గిరిజనులను కాపాడడం కోసం బ్రిటిష్ వారితో పోరాటం చేసిన మహా యోధుడు సీతారామరాజు అన్నారు. ప్రతి విద్యార్థి సీతారామరాజు స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉన్నతమైన చదువులు చదివి మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. టిడిపి నాయకులు శివరామచంద్ర రాజు మాట్లాడుతూ 1897 జూలై 4న పాండ్రంకి గ్రామంలో జన్మించిన సీతారామరాజు పశ్చిమ గోదావరి జిల్లా మొగళ్ళులో పెరగడం జరిగింది అన్నారు. విద్యాభ్యాసం కాకినాడ, నరసాపురంలో జరిగిందని రాజమహేంద్రవరంలో తన తండ్రి ఫోటోగ్రాఫర్ గా పని చేసినప్పుడు ఒకరోజు సాయంత్రం సీతారామరాజు 5 ఏళ్ల వయసులో బ్రిటిష్ వారికి లేచి నమస్కరించడంలో తన తండ్రి చంప దెబ్బ కొట్టారని ఎందుకు కొట్టారో విషయం తెలుసుకొని ఆనాటి నుండి విప్లవం వైపు దృష్టి సారించడం జరిగింది అన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో అందరూ శాంతియుతంగా పోరాటం చేస్తే అల్లూరి, భగత్ సింగ్ తదితరులు ఆయుధ పోరాటం చేశారు అన్నారు. 1922 ఆగస్టు 22న చింతపల్లి, 23న కేడీపేట, 24న రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పై దాడులు నిర్వహించి ఆయుధాలు తీసుకెళ్తూ రికార్డుల్లో సంతకాలు చేయడం జరిగింది అన్నారు. అనంతరం అడ్డతీగల, రంపచోడవరం పోలీస్ స్టేషన్ పై దాడులు చేశారు అన్నారు. చివరకు గిరిజనులపై బ్రిటిష్ వారు కక్ష సాధింపు పెరగడంతో గిరిజనులను కాపాడడం కోసం బ్రిటిష్ వారికి లొంగిపోవాలనే ఉద్దేశంతో విశాఖ జిల్లా మంప ప్రాంతంలో ఒక నదిలో సంధ్యావందనం చేస్తుండగా బ్రిటిష్ అధికారి సైన్యంతో చుట్టుముట్టి పట్టుకొని రాజేంద్రనగరం తీసుకు వెళ్ళి చెట్టుకు కట్టి దుర్మార్గంగా కాల్చి చంపడం జరిగింది అన్నారు. మృతదేహాన్ని కృష్ణదేవి పేట తీసుకెళ్లి దహనం చేశారన్నారు. తను 27వ యాటనే గిరిజనుల కోసం ప్రాణాలు అర్పించి గిరిజనులు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు అన్నారు. ప్రపంచ దేశాల్లోనే ఆయన కీర్తి వెలుగొంద డం జరిగిందనిఆయన పేరు మన పాఠశాలకు పెట్టుకోవడం మన అదృష్టం అన్నారు.

ఈ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు గత ఏడాది స్వర్ణోత్సవం జరుపుకోవడం జరిగిందని దాంట్లో భాగంగానే హైదరాబాద్ కి చెందిన పూర్వ విద్యార్థి ముదునూరి సూర్యనారాయణ రాజు ఈ పాఠశాలకురూ 12 లక్షలతో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని విగ్రహం కాపాడుకో వాల్సిన బాధ్యత మనందరపై ఉందన్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు అల్లూరి స్ఫూర్తితో చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తు పొందాలని ఆయన ఆకాంక్షించారు. స్థానిక ఓల్డ్ ఏజ్ పెన్షనర్స్ హోమ్ వద్ద, కొండపల్లిలో సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఆదిలక్ష్మి, విద్య కమిటీ చైర్మన్ శ్రీనివాస్, చీడిపల్లి అప్పారావు, దాట్ల పెరుమాళ్ల రాజు, కృష్ణ వర్మ, సూరిబాబు, బి వి ఎస్ ఎన్ గుప్తా, మరిసేనాగేశ్వరరావు, బుంగ రాజ్ కుమార్, సాయి, వరదా సత్తిబాబు, పోలీస్ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, కమిటీ సిబ్బంది, స్థానిక పాత్రికేయులు తదితరులు ఉన్నారు.

# ఏజెన్సీలో గిరిజన గ్రామాలు అభివృద్ధికి కృషి





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలోనే వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా అన్ని రంగాలలో గిరిజన ప్రాంత అభివృద్ధికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా గిరిజనులు అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అటవీ ఉత్పత్తులు అభివృద్ధి చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని 11 మండలాలలోని యువతి యువకులు ఎంబిబిఎస్ చదువుకునే విధంగా ఈ ప్రాంతంలోని మెడికల్ కాలేజీ, ఒకేషనల్ శిక్షణలు ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం లోని పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ పరిధిలో అదేవిధంగా గుడిసె, మారేడుమిల్లి మండలంలోని పర్యాటక కేంద్రాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. మద్దిగడ్డ రిజర్వాయర్ ప్రాంతంలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గిరిజన ఉత్పత్తులకు ప్రోత్సహించడం జరుగుతుందని అదేవిధంగా పచ్చళ్ళు కొండ చీపుర్లు అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 తో ఈ ప్రాంత అభివృద్ధికి వివిధ శాఖల అధికారులు సిబ్బంది బాగా పనిచేయాలన్నారు. పాడి పరిశ్రమ ప్రకృతి వ్యవసాయానికి, అదేవిధంగా చిరుధాన్యాల పంటలకు ప్రోత్సహించడం జరుగుతుందని ఆమె అన్నారు. రంపచోడవరం నియోజకవర్గం 11 మండలాల్లోని చేపల పెంపకం అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని జీడి మామిడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయుటకు అదేవిధంగా ఐటీడీఏ ద్వారా జీడి మామిడి పిక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ మాట్లాడుతూ 2047 విజన్లో స్వర్ణాంధ్రప్రదేశ్ తీర్చిదిద్దే విధంగా వివిధ శాఖల అధికారులు యాక్షన్ ప్లాన్ ప్రకారం ఈ ప్రాంత అభివృద్ధికి డేటా సమర్పించాలన్నారు. అగ్రికల్చరల్, ఉద్యానవనశాఖ, ఏపీ ఈపీడీసీఎల్, గృహ నిర్మాణ సంస్థ తదితర శాఖలు నివేదికల సమర్పించాలన్నారు. ఏజెన్సీలోని ఏ పంటలు పండించుచున్నది అదేవిధంగా ఏ పప్పులు పండించుచున్నది అదేవిధంగా మట్టి నమూనాలు టెస్టింగ్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ జి.ఎస్.సునీత, పశుసంవర్ధక డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గాబ్రియల్, రవికుమార్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సిహెచ్.కె.చౌదరి, కె.సావిత్రి, డిప్యూటీ తాసిల్దార్ స్వామి, ఫారెస్ట్ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం



**సామర్లకోట, మేజర్న్యూస్ :** ప్రతి ఒక్కరూ ప్రత్యేకమైన సందర్భాలలో మొక్కలు నాటి,వాటి సంరక్షణను అలవాటుగా చేసుకోవాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు.శనివారం సాయంత్రం స్కూల్ ఆవరణలో కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మొక్కలను బ్యాంకు సీనియర్ మేనేజర్ అనుదీప్ తదితర బ్యాంకు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది అమిత్, శ్రీ రామ్ , సుబ్రహ్మణ్యం,ఉపాధ్యాయులు ఎన్ హరనాథ్ ,వ్యాయామ ఉపాధ్యాయులు పి.సుధారాణి,బాల శైలజ,బేబీ రాణి,బ్రహ్మానందం,వి. దుర్గాప్రసాద్ ,యాదిద్య తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే ప్రజలకు మేలు

**– మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధికార ప్రతినిధి ఎస్వీ ఎస్ఎన్ వర్మ**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు మేలు జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని పిఠాపురం మండలం కందరాడ గ్రామంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టోని అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరిగిందని, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్గత రహదారుల అభివృద్ధి కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం




**రాజానగరం, మేజర్ న్యూస్ :** గృహ నిర్మాణం చేపడుతున్న లేఅవుట్లలో అంతర్గత రహదారుల అభివృద్ధి కోసం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.హౌసింగ్ డే ను పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఇతర అధికారులతో కలిసి వెలుగుబంద లే అవుట్, కానవరం, పల్లకడియంలలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ఇళ్ళ నిర్మాణాలను వేగవం తం చేసే క్రమంలో లే అవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.అందుకు సంబం ధించి క్షేత్ర స్థాయి అధికారులకు సూచనలు చెయ్యడం జరిగింది. అంతర్గత రహదారుల అభివృద్ధి కోసం కావలసిన నిధులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు.అందుకు సంబంధించి హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ నిధులు విడుదల కోసం ఉత్తర ప్రత్యుత్తరాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇన్చార్జి హౌసింగ్ పిడి ఎస్ భాస్కర్ రెడ్డి, అదనపు మునిసిపల్ కమిషనర్ ఆర్ వి రామలింగేశ్వర్, తహసిల్దార్జిఎల్ఎస్దేవి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మికి ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ కమిటీ తీవ్ర హెచ్చరిక



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం నియోజవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవిపై మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అనుచిత వ్యాఖ్యలు చేయడం సమాజసం కాదు అని, రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడుస్తుంది అని టీడీపీ మండల కమిటీ అన్నారు. మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, రంపచోడ వరం నియోజకవర్గ మిరియాల శిరీష దేవిపై అనుచిత వ్యాఖ్యలపై ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు, వైస్ యం.పి.పి. దొంతుమంగేశ్వరరావు, సీనియర్ నాయకులు పాటి చలపతిరావు మాట్లాడుతూ అవినీతి ఆరోపణలలో గత ప్రభుత్వంలో ముందున్న మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు, ఇప్పుడు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి గురించి మాట్లాడటం మంచిది కాదని, ఈ వ్యాఖ్యలు చేయడం తన చేతగానితనానికి నిదర్శమని, మా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెన్షన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 13,000, మీ ప్రభుత్వంలో రోడ్లమీద తట్ట మట్టి వేయలేని పరిస్థితి నుండి ఇప్పుడు మా ప్రభుత్వంలో రోడ్లు అభివృద్ధి పరచడం, మిరియాల శిరీష దేవి విషయానికొస్తే అసెంబ్లీలో ముంపు మండల ప్రజల గురించి ప్రత్యేకంగా మాట్లాడి గత వరదల సమయంలో ప్రతి ఒక్కరికి నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయం 3,000 అందించడం జరిగింది. అలాగే తన సొంత ఖర్చులతో అంబులెన్స్ ఏర్పాటు చేసి ఎటపాక మండలం నుండి కాకినాడ వరకు ఎవరైనా వాళ్లకి ఆరోగ్యం సదుపాయాలు కలగజేయడం, తన సొంత ఖర్చులతో హాస్టల్లలో జనరేటర్లు కొనివ్వడం, ఎవరికైనా ఆపద వస్తే తన వంతు సాయం అందించడం చేస్తున్న మా ఎమ్మెల్యేపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా దారుణమని, ఇలాంటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకపోతే తగిన తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెనుబల్లి కుమారి, ఎంపీటీసీలు పాయం దేవి, పెనుబల్లి కృష్ణ కుమారి, సర్పంచ్ మోసం రాజులు, ఉలవల శివ కనకరాజు, పాటి సంపత్, మాచినేని రాజేష్, నలజల శ్రీకాంత్, నల్లజాల మధు, బాచినేని శ్రీకాంత్, కనితి మధు, దొండముడి రాంబాబు, చేకూరు రమేష్, ముత్యం సురేష్, పెనుబల్లి వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవస్వామి ఆర్జిత సేవలకు విరాళాలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి ఆర్జిత సేవలకు శనివారం రావులపాలెంకు చెందిన గోరింట అయ్యప్ప వెంకట రామకృష్ణ కుమారస్వామిరాజు అన్నదాన పథకానికి రూ.5,116లు, ఒక సంవత్సరం నిత్య గోత్రనామార్చన నిమిత్తం రూ.10,116లు, ఒక సంవత్సరం ప్రతీ శుక్రవారం కుంకుమార్చన నిమిత్తం రూ.5,116లు మొత్తం రూ.20,348లు విరాళంగా అందించారు. దాతకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## వేమవరం హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైం నంబరు 218/2025 మాన్ మిస్సింగ్ ఆల్టర్ సెక్షన్ 103(1),238(ఎ) 3(5) బిఎన్ఎస్‌సామర్లకోట పోలీస్ స్టేషన్ కేసులో హత్యకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి న్యాయహస్తాలకు అప్పగించడం జరిగింది. దర్యాప్తు కొనసాగుతుంది. ప్రారంభంలో మిస్సింగ్ కేసుగా నమోదు అయిన ఈ ఘటనలో దర్యాప్తు సమయంలో ఇది హత్య కేసుగా తేలింది. దర్యాప్తులో అసలు నిజాలు బయటపడ్డాయి. 04.07.2025న నులకటట్టి కృష్ణ ప్రసాద్ అనే యువకుడు (ఎ1) వీఆర్వో సమక్షంలో తన మిత్రుడు దుల్లపల్లి వినోద్ (ఎ2)తో కలిసి నొక్కు కిరణ్ కార్తిక్‌ను 24.06.2025 రాత్రి 10 గంటల సమయంలో హత్య చేసినట్టు అంగీకరించాడు.

హత్యకి కారణం నులకటట్టి కృష్ణ ప్రసాద్ యొక్క సిస్టర్‌తో మృతుడు సన్నిహితంగా ఉండటంపై జరిగిన అనుమానమే. మృతుడిని గొంతు నులిమి, తల పట్టుకుని నేలకేసి కొట్టి హత్య చేసి, శరీరాన్ని పూడ్చి దాచి, నిదర్శనాలు నాశనం చేసేందుకు ప్రయత్నించారు. ఈ అంగీకారాన్ని మరియు వీఆర్వో ఇచ్చిన ఎక్స్ట్రా జుడీషియల్ స్టేట్మెంట్‌ను ఆధారంగా తీసుకుని, కేసును సెక్షన్లు 103(1), 238(ఎ) 3(5) బిఎన్ఎస్ కింద మార్చారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపిస్తున్నట్లు చెప్పారు.

# ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

**– జీవరాశి మనుగడకు తోడ్పాటు అందించాలి – ఆర్డీవో కే.మాధవి**

**అమలాపురం, మేజర్ న్యూస్ :** పర్యావరణ సమతుల్య తను జీవవైవిద్యాన్ని కాపాడటానికి నిర్వహించే ముఖ్యమైన కార్యక్రమం వనమహోత్సవ కార్యక్రమమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి జీవరాశి మనుగడకు తోడ్పాటు అందించాలని ఆర్డీవో కే.మాధవి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆదిత్య విద్యార్థుల ద్వారా జూలై 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్న వారోత్సవ వనమహోత్సవ ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వృక్షాలు ఆక్సిజన్ విడుదల చేస్తూ, కార్బన్ డయాక్సైడును తగ్గిస్తాయన్నారు. వాతావరణసమతుల్యతను కాపాడుతాయన్నారు. భూసార పరిరక్షణ వృక్షాలు నేల కోతను తగ్గించి భూసారాన్ని పెంచుతాయన్నారు. చెట్లు వర్షపాతాన్ని ఆకర్షించి, భూగర్భ జలాలను పెంచడానికి సహాయపడతాయ న్నారు. అడవులు అనేక వన్యప్రాణులకు ఆవాసంగా ఉంటాయన్నారు. వాతావరణ మార్పులు గ్లోబల్ వార్మింగ్ వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో వృక్షాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నా రు. సాధారణంగా వనమహోత్సవాన్ని ప్రతి




సంవత్సరం జూలై మొదటి వారంలో నిర్వహిస్తారన్నారు. రుతుపవనాల ఆగమనాన్ని బట్టి మొక్కలు నాటడానికి అను కూలమైన సమయాన్ని ఎంచుకోవడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఆదిత్య పాఠశాల ప్రిన్సిపాల్ రామప్రసాద్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆ యువకుని జన్మదినం ఆదర్శనీయం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** సేవ మానవత్వం ప్రేమ ఆప్యాయత దృక్పథాన్ని కలిగి ఉన్న యువకుడు తన జన్మదినాన్ని అందరిలా కాకుండా ఆదర్శనీయంగా జరుపుకోవాలని అనుకున్నాడు ఇప్పటికే ఆ యువకుడు అనేక సేవా కార్యక్రమాలతో ముందు కొనసాగడమే కాకుండా జనసేన పార్టీలో కీలక సభ్యుడిగా కొనసాగుతున్నాడు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారి కొరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించి రక్తాన్ని దానం చేయాలనుకున్నాడు. ఇదే సమయంగా భావించి రక్తదాన శిబిరాన్ని నిర్వహించాడు. వివరాల్లోకెళ్తే టీమ్ నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అంబటి కిషోర్ జన్మదిన వేడుకలలో భాగంగా ఆయన చేసే సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకోని, వారి పుట్టినరోజు బహుమతిగా అంబటి కిషోర్ మిత్రులు టీమ్ నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, రాజమండ్రి సంజీవని బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రావులపాలెం నందు తలసేమియా పిల్లలకి అండగా రక్తదాన శిబిరం నిర్వహించి 21 మంది రక్తదాతలు ద్వారా శిబిరంలో రక్తదానం చేయించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో అంబటి కిషోర్ మిత్రులు, టీమ్ నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు. తన పుట్టినరోజు కానుకగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది అని, టీమ్ నేను సైతం ఫౌండేషన్ ద్వారా ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలనేది నా ఆశయం అని అంబటి కిషోర్ తెలిపారు.

## ఏలేరు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే వరుపుల



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే సత్యప్రభ వరుపుల సత్య ప్రభ రాజాఅన్నారు. శనివారం ఏలేరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబుతో కలిసి ఏలేరు జలాశయం, తిమ్మరాజు చెరువుల నుండి ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులు, సాగునీటి కాలువలు పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యాయని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ప్రాజెక్టులు, కాలువల అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సాగునీటి కాలువలలో పూడిక తీత పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే సాగునీటి కాలువలు అభివృద్ధి చేసి నీరు పారుదల వ్యవస్థను మెరుగుపరచడం జరిగిందన్నారు. నియోజవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. భవిష్యత్‌లో నీరు అందలేదని, నీటి ఎద్దడితో ఇబ్బంది పడుతున్నామని ఏ రైతు కూడా బాధపడకూడదు, ప్రతి ఎకరాకు నీరు అందించాలి అనే లక్ష్యాలతో సాగునీటి ప్రాజెక్ట్ అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు. అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులు కాలువల అభివృద్ధి కోసం ప్రస్తావించడం జరిగిందని అన్నారు. 2014 లో చంద్రబాబు నాయుడు ఏలేరు గోదావరి నదులను అనుసంధానం చేయడం ద్వారా ఏలేరు పూర్తి స్థాయి లో నీటిని నిల్వ చేసే సామర్థ్యం కలిగింది అన్నారు. నీటి ఎద్దడి వంటి సమస్య ఉన్న రైతులు ఎప్పుడైనా తనను డైరెక్ట్ గా వచ్చి , కలవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల రైతులు,నీటి సంఘాల పాలక వర్గ సభ్యులు, కూటమి శ్రేణులు, ఏలేరు నీటిపారుదల అధికారులు పాల్గొన్నారు.

# పుష్కర నీటికి స్విచ్ ఆన్



- తాళ్లూరు స్కీమ్ స్విచ్ ఆఫ్
- ఎన్నికల వాగ్దానాలు నీటి మూటలయ్యాయి
- పాటంశెట్టి సూర్యచంద్ర

**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమానికి, రైతులకు సాగునీరు ఇవ్వటంలో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గొప్పలు చెప్పుకుంటున్న కూటమి నాయకుల మాటలు నీటి మూటలు అయ్యాయి. జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ పై 42 వేల ఎకరాల ఆయకట్టు రైతుల దుస్థితిని పట్టించుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. గతంలో జరిగిన నిర్లక్ష్యం వల్ల పుష్కర తాళ్లూరు లిఫ్ట్ ఆయకట్టులో సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందక రైతన్నలు సర్వనాశనం అయ్యి అప్పుల పాలయ్యారని మళ్లీ అటువంటి పరిస్థితి కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంతో వచ్చే అవకాశాలు ఉన్నాయని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గెలిచిన వెంటనే పుష్కర ఎత్తిపోతల పథకాన్ని 50 కోట్ల రూపాయలు నిధులతో పైపులైన్ మార్చి మరమ్మతులు చేసి రైతన్నలకు సాగు నీరు ఇస్తానని చెప్పిన శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారి మాటలు వాగ్దానాలు నీటి మూటలయ్యాయని సూర్యచంద్ర తెలిపారు. నాడు రెండు సంవత్సరాల క్రితం ప్రతిపక్షంలో ఉండగా రైతులకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని జ్యోతుల నెహ్రూ గారు నాటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని, కనీసం ఎకరానికి 30,000 చొప్పున 90 కోట్ల రూపాయలు రైతులకు ఆ నష్టపరిహారాన్ని నేడు కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చి ఆదుకోవాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతులను మోసం చేయడంలో నాటి ప్రభుత్వానికి నేటి ప్రభుత్వానికి తేడా లేదని ఒకరిని మించి మరొకరు రైతన్నల నడ్డి విరుస్తున్నారని పాటంశెట్టి సూర్యచంద్ర ఆరోపించారు. రైతులకు నీరు ఇస్తున్నారా, లేదా అనే క్లారిటీ కూడా ఇవ్వలేని దుస్థితిలో పాలకులు, అధికారులు ఉండడం సిగ్గుచేటని సూర్యచంద్ర తెలిపారు. పుష్కర ఆయకట్టు 42 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చి రైతులకు న్యాయం చేయకపోతే రైతుల పక్షాన రైతులకు అండగా పోరాడుతామని ప్రభుత్వాన్ని సూర్యచంద్ర హెచ్చరించారు.

# బడదనాంపల్లి నుండి బొర్రంపేట రహదారి నిర్మించాలి

- గిరిజన సంఘం డిమాండ్




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గిరిజనులు ఇబ్బందులు నేపథ్యంలో మండలంలోని బడద నాంపల్లి నుండి బొర్రంపేట వెళ్లే రహదారి నిర్మించాలని ఏపి ఆదివాసీ గిరిజనసంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు డిమాండ్ చేశారు. శనివారం లోతా రామారావుకు గిరిజనులు రహదారి అద్వాన పరిస్థితి గూర్చి వివరించారు. ఈ సందర్భంగా లోతా రామారావు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి , విశాఖ ,ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు , అనకాపల్లి జిల్లాల సన్మానం చేసే ఈ రహదారి, రాజీవమ్మంగి మండలం నుండి నర్సీపట్నం కోటనందూరు తుని తదితర ప్రాంతాలకు వెళ్లే వందలాదిమంది ప్రయాణికులు, వాహనదారులు నిత్యం ఈ రహదారి నుంచే ప్రయాణం సాగిస్తుంటారు. అటువైపు నుండి రాజపేట వరకు వీటి రహదారి ఉంది, మధ్యలో సుమారు ఐదు కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం చేస్తే ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా, సులభతరంగా ఉంటుంది. ఈ ఐదు కిలోమీటర్ల రహదారి అధ్వానంగా మారడంతో అటుగా వెళ్లే ప్రయాణికులు అత్యవసర సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి జిల్లాల అనుసంధానం రోడ్డు రహదారిలో భాగంగా లక్కవరపాడు నుంచి రాజపేట వరకు రహదారి నిర్మాణం తక్షణం చేపట్టాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నేతలు మేలిన పెద్ద రమణ,నాగరాజు, సుబ్బారావు,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న దివ్య దర్శనం... భక్త పావనం







- భక్త జనంతో పోటెత్తిన వాడపల్లి దివ్య క్షేత్రం
- వెంకన్న సన్నిధిలో హైకోర్ట్ జడ్జ్ పూజలు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఏడు వారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అంటూ పేరొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దర్శనానికి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. దీంతో పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి. గోవింద నామస్మరణతో పరిసరాలన్నీ ప్రతిధ్వనించాయి. తెల్లవారుజామున సుప్రభాత సేవ తొలి హారతి నుంచి ప్రారంభమైన భక్తుల దర్శనాలు రాత్రి 9 గంటల వరకు ఏకధాటిగా సాగాయి. క్యూలైన్లు అన్నప్రసాదశాల కేశఖండన శాల తదితర ప్రదేశాల వద్ద భక్తులు బారులు తీరారు. సామాన్య భక్తుల దర్శనాలు నాలుగు గంటల సమయం పట్టింది. సుమారు 60 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారుల అంచనా. 15వేల మంది అన్నప్రసాదాలు సేకరించారు. ప్రత్యేక దర్శనాలు తదితర వాటి ద్వారా ఆలయానికి సుమారు రూ. 62 లక్షల వరకు ఆదాయం లభించింది. అంచనాకు మించి భక్తులు తరలి రావడంతో ఏర్పాటు చేయడానికి అధికారులకు కత్తి మీద సాముగా మారింది. ఎక్కడికక్కడ వాహనాలు బస్సులు తదితర వాహనాలన్నీ జామవ్వడంతో భక్తుల అవస్థలు పడ్డారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్ ను నియంత్రించారు. స్వామివారిని హైకోర్టు జడ్జి జ్యోతిర్మయి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఆశీర్వచనం అందించగా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కలెక్టర్ డిప్యూటీ కమిషనర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## కాకినాడలో వంగవీటి రాధాకు సన్మానం





కాకినాడ, మేజర్ న్యూస్ : రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆహ్వానం మేరకు విచ్చేసిన వంగవీటి మోహన్ రంగ తనయుడు వంగవీటి రాధాని శనివారం ఘనంగా సన్మానించి, భారీ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల టీడీపీ కాపు నాయకులతో ఒక కీలక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జగ్గంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ రాజా, ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖరం, అమలాపురం టిడిపి నాయకులు గంధం పల్లంరాజు, తోట నవీన్, మొటుకూరి వెంకటేష్ (తుని), వాసిరెడ్డి యేసుదాసు (కాకినాడ రూరల్), ఆకుల రామకృష్ణ (కొత్తపేట), అల్లాడి శరత్ (అమలాపురం), చిక్కాల గణేష్ (అమలాపురం), రాయపురెడ్డి రాజా (ముమ్మిడివరం), ఎస్.ఎన్. రాజా, మెట్ల రమణ బాబు, ఆరేటి ప్రకాష్, చింతపల్లి అర్జున్, ఆనంద్ న్యూటన్ మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన పలువురు టీడీపీ కాపు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సామాజికవర్గం రాజకీయ బలోపేతం, కాపు సామాజికవర్గాల సంక్షేమం గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశం ద్వారా, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల్లో టీడీపీ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కాపు నాయకుల ఐక్యత మరియు సమన్వయం అవసరమని సానా సతీష్ బాబు పేర్కొన్నారు. అలాగే, ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించడానికి పార్టీ నాయకులు కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో వెబ్ ఎక్విప్‌మెంట్ రూమ్ ప్రారంభోత్సవం





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో వెబ్ ఎక్విప్‌మెంట్ రూమ్‌ను కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ప్రారంభోత్సవం చేశారు. శనివారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయం నందలి జిల్లా పోలీసులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుటకు, సాంకేతిక పరికరాలతో కూడిన గది (వెబ్ ఎక్విప్‌మెంట్ రూమ్) ను జిల్లా ఎస్పీ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలలో కొబ్బరి మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఆర్ఐ ఎఆర్ అడ్మిన్ నరసింహమూర్తి, జిల్లా పోలీస్ కార్యాలయ వివిధ విభాగాల ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మందేశ్వరునికి భక్తుల తైలాభిషేకాలు




**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మంద పల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర)స్వామి వారి దేవస్థానంలో శనివారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రాతఃకాల అర్చన నిర్వహించి, అనంతరం భక్తులచే తైలాభిషేకాలు, సర్వ దర్శనములు జరిపించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సహాయకమిషనర్, కార్య నిర్వహణా ధికారి ధారపురెడ్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు. తైలాభిషేకముల ద్వారా రూ. 1,72,880 అలాగే అన్న ప్రసాదం విరాళాలుగా రూ. 20,387 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలియజేశారు.

# దేశాన్ని దోచుకునే అదానీను మీ ఇంటికి రమ్మంటారా?

- బిజెపి పాలిత రాష్ట్రాల్లో స్మార్ట్ మీటర్లు ఎందుకు పెట్టలేదు?
- విద్యుత్ రంగాన్ని ప్రవేటు పరం చేయడానికే ఈ స్మార్ట్ మీటర్లు
- సీపీఐ జిల్లాకార్యదర్శి తాటిపాక మధు
- స్మార్ట్ మీటర్లుకు వ్యతిరేకంగా సీపీఐ నిరసన




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నివాసగృహాలకు కూడా స్మార్ట్ మీటర్లు బిగించటం ప్రారంభం అయిందని స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న ఆదానీ మనుషులు మీఇంటికి వస్తున్నారని వారిని వెనక్కు పంపాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం స్థానిక వై జంక్షన్ వద్ద గల కరెంట్ కార్యాలయం వద్ద విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని అదానీ చీకటి ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కరెంటు డిపార్టు మెంట్ వాళ్ళమని మాయమాటలు చెప్పి మీ ఇంటికి వస్తున్నారని వారిని వెనక్కు పంపాలని కోరారు. ముందు ప్రభుత్వ కార్యాలయాలకు, ఆ తరువాత కమర్షియల్ కనెక్షన్లకు ( అంటే పరిశ్రమలకు, షాపులకు) బిగించారని ఇప్పుడు మీ ఇంటి గృహాలకు దేశాన్ని దోసుకునే మనుషులు వస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టిన షాపులు వాళ్ళకు కొన్ని చోట్ల వస్తున్న బిల్లులను చూచి ఇప్పటకే చిరు వ్యాపారస్తులు గుండెలు బాదుకుంటున్నారని తెలిపారు విద్యుత్ రంగాన్ని ప్రైవేటు వాళ్ళకు అప్పగించటం కోసం ముందస్తు చర్యగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని ఆయన విమర్శించారు స్మార్ట్ మీటర్లు బిగించాలంటే మన అనుమతి కావాలి. ఒక సారి స్మార్ట్ మీటరు బిగిస్తే మనం అనుమతించినట్లే. క్రమేణా మన కరెంటు కనెక్షన్ ఆదానీ చేతికి పోతుందిని మధు తెలిపారు కాబట్టి ఈ ప్రజలు దయ చేసి అనుమతించవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మీటరు ఖరీదును మనమే భరించాలిని సింగిల్ ఫేజ్ మీటరు ఖరీదు రు.8,927లు. త్రిఫేజ్ మీటరు ఖరీదు రు.17,286లు. ఈ మొత్తాన్ని 93 నెలల పాటు ఇన్‌స్టాల్ మెంట్లుగా బిల్లుతో బాటు వసూలు చేస్తారని పేర్కొన్నారు స్మార్ట్ మీటర్ మామూలు విద్యుత్ మీటర్ మాదిరిగా విద్యుత్ వాడకాన్ని రికార్డు చేయటానికి మాత్రమే ఉపయోగించే పరికరం కాదని ఈ మీటరును రిమోట్‌నుండి ఆపరేట్ చేయవచ్చుని మధు వివరించారు. ఎంత విద్యుత్ వాడుకున్నారన్నది ఇది రికార్డు చేస్తుంది. పీక్ సమయం పేరుతో అధిక చార్జీలు వసూలు చేయటానికి విద్యుత్ పంపిణీ సంస్థలు నిర్ణయించాయి. ఉదాహరణకు ఉదయం 6 నుండి 10 గంటవరకు, సాయంత్రం 6 నుండి 10 గంటలవరకు పీక్ సమయంగా ప్రస్తుతం నిర్ణయించారు. ఈ సమయంలో ఎక్కువ చార్జీ వసూలు చేస్తారు. వేసవి కాలంలో ఎక్కువ రేట్లు వసూలు చేసే అవకాశం ఉంది. అందుకోసం ఈ ఏర్పాటు చేశారు. ఇది ప్రజలకు భారం అవుతుందని మధు అన్నారు. జట్ల లేబర్ యూనియన్ అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కుంద్రపు రాంబాబు మాట్లాడుతూ ఈ మీటర్లు ప్రీ పెయిడ్ మీటర్లు. సెల్ ఫోన్ మాదిరిగా ముందుగా రీ చార్జీ చేసుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న పోస్ట్ పెయిడ్ విధానంలో బిల్లు చెల్లించటానికి 15 రోజులు గడువు ఉంటుంది. బిల్లుచెల్లించడానికి, చెల్లించకపోతే పెనాలిటీతో చెల్లించటానికి, అప్పటికీ చెల్లించకపోతే, కనెక్షన్ కట్ చేయటానికి నిర్ధిష్టమైన గడువు ఉంటుంది. బిల్లు చెల్లించటానికి వినియోగదారునికి వెసులుబాటు ఉంటుంది. ఈ గడువు వరకు వినియోగదారునికి విద్యుత్ సరఫరా గ్యారెంటీ ఉంటుంది. ప్రీ పెయిడ్ విధానంలో అది ఉండదని ఎప్పుడు డబ్బులు అయిపోతే అప్పుడు కనెక్షన్ కట్ అవుతుంది. ఆయన అన్నారు. సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు మాట్లాడుతూ వాడుకున్న తరువాత పేపరు మీద బిల్లు ఇస్తే ఎంతవాడామో, ఏరేటు చెల్లిస్తున్నామో నిర్థిష్టంగా ఉందని ప్రీ పెయిడ్ అయితే యూనిట్‌కు ఎంత వసూలు చేస్తున్నారో వినియోగదారునికి తెలియదని అన్నారు విద్యుత్ ఉపకరణాలతో పని చేస్తున్నప్పుడు కరెంటు పోతే, సమయానికి చేతిలో డబ్బులు లేకపోతే చేసే పనులుకూడా ఆగిపోతాయినీ ఆయన అన్నారు. సేవలు పొందిన తరువాత వినియోగదారుల నుండి ఛార్జీలు వసూలుచేసే విధానం నుండి, వినియోగదారుడు ముందుగానే చెల్లించి సేవలు పొందే విధానంలోనికి మార్పుచేసే ప్రక్రియే ఈ స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన. ఈ విధానం వలన అల్పాదాయ వర్గాలకు చెందిన వినియోగదారులను విద్యుత్ సరఫరాకు దూరంచేసే పరిస్థితికి దారితీసే అవకాశం ఉంది. ఈ స్మార్ట్ మీటర్లు కేవలం మనం వాడిన విద్యుత్‌ను కొలవటానికి మాత్రమే ఉద్దేశించినవి కావు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటు వారికి, ముఖ్యంగా ఆదానీకి అప్పగించటానికి ఉద్ధేశించినవి. ఈనాడు బయటకు మనకు కనుపిస్తున్న విద్యుత్ స్థంభాలు, తీగెలు, ట్రాన్స్‌ఫారాలు, సబ్ స్టేషన్లు, భవనాలు అన్నీ మన డబ్బుతో నిర్మించినవి. వీటిని ఈనాడు అక్రమంగా ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తుంటే మనం చూస్తూ ఊరుకుందామా?మన కష్టార్జితాలను కొల్లగొట్టడానికి ప్లాన్లు వేస్తుంటే చూస్తూ ఊరుకుందామా? అని అన్నారు.

# ఒత్తిడిని అధిగమించేందుకు 'విపశ్యన ధ్యానం' ఆచరణాత్మకం







**అమలాపురం, మేజర్ న్యూస్ :** పని ఒత్తిడిని అధిగమించి నిజమైన మనశ్శాంతిని సాధించడానికి సంతోషకరమైన, ఉపయోగకర మైన జీవితాన్ని గడపడానికి విపశ్యన సాంకేతికత సరళమైన, ఆచరణాత్మక మార్గమని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు విపశ్యన ధ్యాన కార్యక్రమంపై ఎంఈఓ లు హెచ్ఎం లతో అవగాహన సదస్సు నిర్వహించి పాఠశాలల్లో పిల్లలకు వయసుల వారీగా విపశ్యన ధ్యాన కార్యక్రమాల నిర్వహణ విధివిధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలానుగుణంగా విపశ్యన మనస్సును శుద్ధి చేయడం ద్వారా, బాధల నుండి లోతైన కారణాల నుండి విముక్తి పొందడం ద్వారా శాంతి సామరస్యాన్ని అనుభవించడానికి వీలుకల్పిస్తుందన్నారు. ఈ ధ్యానం దశలవారీగా, అన్ని మానసిక కల్మషాల నుండి పూర్తి విముక్తి అనే అత్యున్నత ఆధ్యాత్మిక లక్ష్యానికి దారితీస్తుందన్నారు. విపశ్యన ధ్యానం ప్రక్రియను అన్ని వయసుల వారు ఎక్కడైనా ఎప్పుడైనా ఆచరించవ చ్చునన్నారు. విపశ్యన భారతదేశ అత్యంత పురాతన ధ్యాన పద్ధతుల్లో ఒకటన్నారు. విద్యార్థులు విపశ్యనను అభ్యసించడం ద్వారా చదువుల ఒత్తిడి నుండి విముక్తి పొందుతూ జీవితంలోని అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలను సాధించి ఉత్సాహభరితమైన ప్రభావాన్ని చూపిందన్నారు. ప్రస్తుతం 8 వసతి గృహ పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా విపశ్యన ధ్యాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లు వ్యక్తిగత శ్రద్ధతో విపశ్యన ధ్యాన కార్యక్రమాల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థినీవిద్యార్థులను వయసులవారీగా విభజిస్తూ ప్రతిపాదనలను ఆగస్టు 15 నాటికి సిద్ధపరచి డీఈఓ ద్వారా సమర్పించాలన్నారు. తదుపరి 7నుండి 10తరగతుల విద్యార్థులకు పాఠశాల తరగతి గదులలోనే ధ్యాన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలలో పబ్లిక్ అడ్రస్ సిస్టం మౌలిక సదుపాయాలు కల్పనకు తప్పనిసరిగా విపశ్యన ధ్యాన కార్యక్రమాలలో ఉండేలా సిఎస్ఆర్ నిధులను సమకూర్చుకోవాలన్నారు. ప్రతి ఉద్యోగి ఉదయం సాయం త్రం 4 నెలలపాటు శిక్షణ ఇచ్చి విద్యార్థులు పని ఒత్తిడిని, బద్ధకాన్ని అధిగమించి మానసిక ప్రశాంతత పొంది, చదువులో చురుకుదనాన్ని చూపుతున్నది లేనిది బేరీజు వేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కొరకు బాటలు వేయాలన్నారు. మహారాష్ట్రలో సుమారు రెండున్నర కోట్ల మంది విద్యార్థులు విపశ్యన ధ్యాన గురువుల ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇప్పటికే జిల్లాలోని విలస, కే గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విపశ్యన ధ్యాన కార్యక్ర మాల నిర్వహణకు ముందుకు వచ్చేయ న్నారు. దశలవారీగా పిల్లలను ధ్యాన కార్యక్రమాలలో పాల్గొనేటట్లు దశలవారీగా ప్రయత్నించాలన్నారు. విపశ్యన ధ్యాన గురువు వాణి మాట్లాడుతూ జిల్లాలో 8 రెసిడెన్షియల్ పాఠశాలలో మిత్ర కార్యక్రమం ద్వారా 2700 మంది విపశ్యన ధ్యాన యోగ కార్యక్రమా లలో శిక్షణ పొందుతున్నారన్నారు. ఉచితంగా ఈ యొక్క కార్యక్రమాలు నిర్వహణకు పూర్తిగా సహకరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ముందుగా వ్యాయామ ఉపాధ్యాయులు, పీఈటీలు, పీడీలు ఉపాధ్యాయులకు శిక్షణ పొంది తదుపరి పిల్లలకు తర్ఫీదును ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విపశ్యన ధ్యాన యోగ గురువులు లక్ష్మయ్య, నాగార్జున జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, ఎంఈఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

- సిఐ విజయ్‌శంకర్



**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ :** చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని పెద్దాపురం సిఐ విజయ్‌శంకర్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా ఎస్‌పి జి.బిందుమాధవ్, పెద్దాపురం డిఎస్‌పి డి.శ్రీహరిరాజుల ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణంలోని స్థానిక మహారాణి కళాశాలలో విద్యార్ధులకు నైతిక ప్రవర్తన, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ర్యాగింగ్‌కు పాల్పడకూడదని, పలు చట్టాలపై సిఐ విజయ్‌శంకర్ విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుక్తవయసులో యువత రకరకాల ఆకర్షణకు గురై జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారని, ఆవేశంలో తీసుకుంటున్న నిర్ణయాలు యువత జీవితాలకు విఘాతం కలిగిస్తున్నందున యువత సన్మార్గంలో నడవాలని తెలిపారు. దానికి గాను చట్టాలపై అవగాహన అవసరమని, సిఐ విజయశంకర్ విద్యార్ధులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థాన ఛైర్మన్‌గా పైడా రామకృష్ణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో 1903లో వేంచేసియున్న శ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు శనివారం దేవదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి ప్రసాద్ ఆధ్వర్యంలో ఛైర్మన్‌గా పైడా సత్య రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. నూతన ఛైర్మన్‌ను పలువురు అభినందించారు. అభినందించినవారిలో మట్టే సత్యప్రసాద్, మట్టే శ్రీనివాస్, మట్టే ఆదేష్, పాలకుర్తి రాజేష్, దేవత రాజేష్, మహిళా మండలి సభ్యులు, ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు మట్టే శ్రీనివాసరావు, కోశాధికారి, సెక్రటరీ, కమిటి సభ్యులు, పలువురు పట్టణ ప్రముఖులు ఉన్నారు. దీనిలో భాగంగా గత 28 సంవత్సరాల నుండి ఛైర్మన్‌గా ఉన్నా కేదారిశెట్టి వెంకట్రావును అభినందించడం జరిగింది.

## దంతాల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** మనం తీసుకునే ఆహారం జీర్ణం కావాలంటే దంతాల ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం ముఖ్యమని డాక్టర్ సువర్ణరాజు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాలట్రస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దంతాలు దృఢంగా,పటిష్టంగా ఉంటేనే అన్ని రకాలఆహార పదార్థాలను తీసుకోగలుగుతామని తద్వారా పోషకాలు సక్రమంగా అంది రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. దంతక్షయం ఉంటే సరైన ఆహారాన్ని తీసుకోలేమన్నారు. దంతాల మధ్య ఖాళీలు ఏర్పడితే వెంటనే దంత వైద్యులను సంప్రదించాలని అన్నారు. రోజు ఉదయం, రాత్రి పడుకోబోయే ముందు బ్రష్ చేయాలని, ఏ ఆహారం తీసుకున్నా మంచినీటితో నోటిని పుక్కులించాలని సువర్ణ రాజు తెలిపారు.

ఈకార్య క్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజ సత్యనారాయణ రాజు, శిరీష, నిమ్మకాయల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.